19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 13 ఫిబ్రవరి 2025



## విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 12 :** విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు.కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు.ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

### అప్పుడా, ఇప్పుడా అన్నట్లు

## గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి

◆జిల్లాలో స్థానిక రిజర్వేషన్ల మార్పుపై ఆశావహుల ఉత్కంట

◆ముందుగా ఎంపీటీసీ, తర్వాత సర్పంచ్ ఎన్నికలంటూ ప్రచారం

◆గ్రామాల్లో ఓటర్ల ప్రసన్నంకోసం నాయకుల పాట్లు



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 12 :** సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సర కాలం గడిచి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామ పంచాయితీ పాలన కొనసాగు తున్న తరుణంలో ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరికాగా ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వ హించేందుకు ముందడుగు వేసింది.దీనితో ఎన్నికల కమిషన్ గ్రామ పంచాయితీ, మండల, జిల్లా పరిషత్తు ఎన్నికల నిర్వా హనకు సంబంధించి అన్నిఏర్పా ట్లు ముమ్మరం చేసింది. జనవరి ఫిబ్రవరి మాసాల్లో ఎన్నికలు జ రుగుతాయనే ప్రచారంజరగడం జగిత్యాల జిల్లా మండలాల్లోని గ్రామాల్లో స్థానికఎన్నికలసందడి మొదలయ్యింది. పోటీచేసే ఆశా వహులు తమ దైన శైలిలోప్రజల మద్దతుకోసంఆరాటపడుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడాని కి పడరానిపాట్లుపడుతున్నారు. కొంత మందిఎవరుసర్పంచుగా ఉంటే బాగుంటుందనే విషయంలో రచ్చబండల వద్ద చర్చలు పెడుతున్నారు .ఎన్నికల సంఘం ఇప్పటికేఓటరుజాబితాలతోపాటు, ఎన్నికల గుర్తులు, బ్యాలెట్ బాక్స్ లు, ఎన్నికల బూతులు, సిబ్బందికి శిక్షణ తో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని ఎన్నిక లకు సిద్ధంగా ఉంది. దీనికి తోడు ఇటీవలే కులగణన బిల్లుఅసెంబ్లీ లో పెట్టి ఆమోదం తెలిపుకున్న ప్రభుత్వం బి సి రిజర్వేషన్ ఎన్ని కల హామీ నిలబెట్టుకునేందుకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రక్రి యకు శ్రీకారం చుట్టింది. నేడో రేపో ఈ విషయం కొలిక్కివచ్చే అవకాశం ఉండగా సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ,మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు రిజర్వేషన్‌లు కలెక్టర్లు ఖరారు చేయనున్నారు.దీనిపై ప్రభుత్వం బుధవారం కస రత్తు మొదలుపె ట్టింది.అయితేముందుగాసర్పంచ్ ఎన్నికలు కాకుండాఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం

2లో

## 93 లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ

◆ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 12 :** రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకురానున్నట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించినట్టు బుధవారం నాడు సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద డిజిటలైజేషన్ చేపట్టిన నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి తమ అనుభవాలను మంత్రితో పంచుకుంది. హాజిపల్లి (రంగారెడ్డి జిల్లా), మద్దూర్ (నారాయణ్ పేట), సంగుపేట (సంగారెడ్డి), అడవి శ్రీరాంపూర్ (పెద్దపల్లి) గ్రామాల్లో ఇంటర్నెట్ కనిక్టివిటీ వల్ల స్థానికులకు కలిగిన ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్టు వైజంతీ దేశాయ్, కింబర్లీ జాన్స్ ఆధ్వర్యంలోని ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందం వెల్లడించింది.మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టివిటీ విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు శ్రీధర్ బాబు వారికి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 32 వేల కిమీ పొడవున ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. సమావేశంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా,టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఇషిరా మెహతా,అరుణ్‌శర్మ,స్యూ సంజ్ ఎంగ్‌లు పాల్గొన్నారు.

### ఆర్థిక మద్దతు పథకాల

## లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 12 :** జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ బ్యాంకర్లను కోరారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ,బిసి,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.రైతుబంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను పంట రుణాలకు జమ చేసుకోవడానికి వీలు లేదని, సదరు నియమాలను బ్యాంకర్లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రస్తుత ఆర్థిక సవత్సరంలో డిసెంబర్ త్రైమాసకం వరకు జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో

2లో

### స్థానికసంస్థల ఎన్నికలలో

## మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే

◆కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజల్లో ఎండగట్టేది బీఆరేస్సే

◆మళ్ళీ కేసీఆర్ పాలనే కోరుకుంటున్న రాష్ట్ర ప్రజానీకం

◆చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చురకలు విలేకరి, మల్యాల, ఫిబ్రవరి 12 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండానే మళ్లీ ఎగురుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. మల్యాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మండలంలోని బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాయకులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అబద్దపు మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కరని విమర్శించారు. రేవంత్ రెడ్డి 15 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక్క నియోజకవర్గం అభివృద్ధి నోచుకోలేదని

2లో

## వైభవంగా నర్సింహాస్వామి చందనోత్సవం



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఫిబ్రవరి 12 :** బీర్ పూర్ మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో చందనోత్సవం కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని చందనంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు వొద్దిపర్తి పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మధుచార్యులు, ఆలయ ఈవో శ్రీనివాస్, మాజీ చైర్మన్లు సుమన్, సామ్రాట్, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సదస్సుకు అభయ్ రాజ్ ఎంపిక



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 12 :** ఈ నెల 28న జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ బుధవారం తెలిపారు. మన చుట్టూ ఉన్న ప్రపంచం లో విజ్ఞాన శా... అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశోధన పత్రాలు ఆహ్వానించగా జగిత్యాల జిల్లా నుండి అభయ్ రాజ్ రూపొందించిన పరిశోధన పత్రం ఎంపికైనట్టు తెలిపారు. ఈ నెల 28న రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థ లో అభయ్ రాజ్ రూపొందించిన ప్రయోగశాలగా వంటశాల పరిశోధన పత్రం ప్రదర్శించుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సైన్స్ విజ్ఞాన సదస్సుకు ఎంపికైన అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పీఆర్ టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

**-పీవోల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 12 :** ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అందించిన కరదీపిక లోని మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని, ఫారం 16, పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్స్ సీల్ విధానం డెమోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి పవన్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మాస్టర్ ట్రైనర్లు అమరేందర్ రెడ్డి, సంపత్, రజనీష్ పాల్గొన్నారు.

# అప్పుడా, ఇప్పుడా అన్నట్లు గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి

**మొదటి పేజీ తరువాయి...**ఉన్నట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదిజరిగితే ఇప్పటికే సర్పంచుగా పోటీచేస్తా మని చెప్పుకున్న కొంతమందికి ఇబ్బందిగా మారే పరిస్థితి ఉంది. సర్పంచ్ పోటీకి ఎక్కువమంది ఆసక్తి చూపడం తో ముందుగా ఎంపీటీసీ ఎన్నిక నిర్వ హించడం ద్వారా కొంత పోటీదారుల సంఖ్య తగ్గించ వచ్చనే ఆలోచన లేదా ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఉన్న బలం ఏంటో తెలుసుకొని సర్పంచు ఎన్నికలకు పోవడానికి ప్రభుత్వం సిద్ధమౌతుందా తెలియని పరిస్థి తి. అయితేస్థానికసమరం మార్చినెలలో జరిపితే విద్యార్థులకు పరీక్షలు ఉండడంతో ఇబ్బంది కలుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కూడా అటు ఎన్నికల సంఘం, ఇటు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఏదీ ఏమైనా స్థానిక సమరం త్వరలోనే జరిగే అవకాశాలు మెండుగా ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సమరానికి తమ పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. జగిత్యాల జిల్లాలో 20 మండలాలు, 380 గ్రామపంచాయతీలు ఉండగా సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికలు వరుసగా జరిపేవీలు ఉండడంతో అన్ని పార్టీలుస్థానిక సమరం పైనే దృష్టి సారించాయి. ఆశావహుల్లోరిజర్వేషన్ విషయ ములో కొంత ఉత్కంటవాతావరణం ఉంది. రిజర్వేషన్ ఖరారు అయితే గ్రామాల్లోస్థానికసమరం పట్ల పోటీలో ఉండేఆశావహులు ఎవరినేది తేల నుంది. గ్రామాల్లో పోటీ ఎవరెవరిమధ్య ఉండనుం దో తెలిసే అవకాశం ఉంది. బుధ వారంప్రభుత్వం, ఎన్నికల కమిష న్ చేపట్టిన సమావేశాలు ఎన్నిక లపై ఎలాంటి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందో వేచి చూడాలి.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి...** బుధవారం డిసిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ నెల వరకు రూ.9135.26 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 3871.78 కోట్లు, ఏం.ఎస్.ఎం.ఈ రంగంలో రూ. 1735.58 కోట్లు, విద్యా రుణాలకు రూ.53.92 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.583.92 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.678.25 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 2211.81కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 85.10 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయం లో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిధి కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. కరీంనగర్ లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారని, పౌరులందరూ తమ డిజిటల్ క్రైమ్ ఫిర్యాదులు చేసి పరిష్కరించుకోవచ్చని అడిషనల్ కలెక్టర్ చెప్పారు. ఈ కార్యమానికి లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్బిఐ అధికారి పల్లవి, నాబార్డ్ ఏజీఎం ప్రకాష్, SBI CM రామచంద్రుడు, UBI CM TGB AGM, KDCCB CEOసత్యనారాయణ, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్లు, GM DIC, DRDO శ్రీధర్, డి ఏ ఓ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# స్థానికసంస్థల ఎన్నికలలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే

**మొదటి పేజీ తరువాయి...** విమర్శించారు. గ్రామంలో ఎవరిని అడిగిన కాంగ్రెస్ చేసిన మోసాలను తిడుతున్నారని ఎద్దేవా చేశారు. గడిచిన బీఆర్ఎస్ పదేండ్ల పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని అది కేసిఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ మోసపూరిత అబద్ధపు హామీలను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులంతా సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి సమిష్టిగా ఉండి రాబోయే ఎన్నికలలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీలో ఒక్క కేసీఆర్ గ్రూపు తప్ప ఏ గ్రూపు లేదన్నారు. బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించి గ్రామాలలో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. అవకాశం రాలేదని ఎవ్వరూ బాధపడొద్దని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు ఉన్నందున అవకాశాలు ఖచ్చితంగా వస్తాయని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తల అభిప్రాయ సేకరణను బలంగా పరిణగలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చేర్మెన్ లు సాగర్ రావు, మధుసూదన్ రావు, జనగాం శ్రీనివాస్, బద్దం తిరుపతి రెడ్డి, రవి, అజర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మేయిన్స్ ఎస్సార్ హవా



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ ఫిబ్రవరి 12 :** ప్రతిష్టాత్మక జేఈఈ మెయిన్ 25 ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారని ఎస్సార్ విద్యాసంస్థల జోనల్ ఇంచార్జ్ నేదురి తిరుపతి తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూర్ లోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విద్యా సంస్థకు చెందిన దాదాపు 150 మంది విద్యార్థులు తమ సత్తా చూపి జాతీయస్థాయిలో విజయ పతాకాన్ని ఎగరవేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అఖండ విజయానికి సహకరించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ,కళాశాల యజమాన్యం, సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మెన్స్ లో కొల్లూరి హసిని 99.3%, బుర్ర మాధవ్ 99.14%, గోవిందారపు శివ సాయి 98.53%, ముదిగంటి రుశిశ్వర్ రెడ్డి 98. 10% దయ్యాల రాజ్ కుమార్ 97.61%, పోగులు ఆశ్రిత్ 96.26%, జవాజ సహస్ర 94.35%, దొనకొండ సాయి చెందిన 92.18% మేకల సంజన 91.61% చరణ్ జోషి 91.12% కటకం శ్రీలేఖ 90% సాదించారు. అకాడమిక్ డీన్స్ అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాళ్ళు నాగార్జున రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మారుతి, సరోత్తమ్ రెడ్డి, సిహెచ్ ప్రవీణ్ రెడ్డి, ఏవో లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

## జూమ్ మీటింగ్ ద్వారా ఆకతాయిలకు కౌన్సిలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 12 :** జూన్ మీటింగ్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాను సారం ఆకతాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. గత నాలుగు నెలల కాలంలో సెప్టెంబర్ నుండి డిసెంబర్ 24 వరకు అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన ఆకతాయిలు మరియు వేధింపులకు గురి చేస్తూ షీ టీమ్స్కు ప్రత్యక్షంగా పట్టుబడ్డ 29 మందిని పిలిచి వారికి కమిషనరేట్ పరిధిలోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా భద్రత విభాగం హైదరాబాద్కు చెందిన నిపుణులచే కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళలను ఎలా గౌరవించాలి వారి పట్ల ప్రవర్తించవలసిన తీరు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించి నట్లయితే చట్టప్రకారం ఎలాంటి శిక్షలకు గురి అవుతారు అనే దానిపై కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో మహిళలను గౌరవిస్తూ బాధ్యతగల పౌరునిగా ఎలా జీవించాలి మొదలగు విషయాలపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఇంటి నుండి వచ్చే మహిళలను వేధిస్తే ఎలాంటి శిక్షలకు గురవుతారు వారికి తెలియజేయడం జరిగింది. మహిళలను వేధిస్తే వారిని ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి షీ టీం ఎస్సై ఎం లావణ్య మరియు స్నేహలత మంచిర్యాల షీ టీం పెద్దపల్లి జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# వయో భారం..ఆసరా అవసరం..

**-ఇంటిని వీడి వెళ్తున్న పండుటాకులు**
**కొందరు..ఆత్మహత్యలు చేసుకుంటున్న మరి కొందరు**
**- అమ్మా నాన్నల చేతిలో అస్త్రం..వయోవృద్ధుల సంరక్షణ చట్టం**
**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న వృద్ధుల సంరక్షణ కేసులు.**
**.ప్రజావాణి ,ట్రిబ్యునల్ కు వెళ్లువెత్తుతున్న ఫిర్యాదులు.**
**- జగిత్యాల జిల్లాలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ సేవలు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 12 :** ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయిన ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ వ్యవస్థ కుచించుకు పోతోంది. మానవ సంబంధాలు మరుగున పడి పోతున్నాయి. వృద్దాప్యంలో తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడాల్సిన కొందరు కొడుకులు,కూతుర్లు పట్టించుకోవడం లేదు.కని పెంచిన తల్లిదండ్రులని ఇంటి లోనుంచి గెంటి వేస్తున్నారు.ఆస్థి పంపకాల కోసం వారిని హింసలకు గురిచేస్తున్నారు.మలి సంధ్యలో కష్టాలు పడుతూ ..నిస్సహాయులై ఆసరా కోసం కంట తడి పెడుతున్న వృద్ధులు ఉమ్మడి జిల్లాలో ఎందరో ఉన్నారు.ఆస్తుల కోసం వేధింపులకు గురిచేయడం,ఆస్తులను బలవంతంగా తమ పేరిట మార్చుకోవడం,ఆ తర్వాత పోషణ,వైద్యఖర్చులు చూసుకోక పోవడం,చేయి చేసుకోవడం వంటి ఘటనలతో ఆ వృద్ధ తల్లిదండ్రులను కృంగి పోయేలా చేస్తున్నారు. ఆశ్రమాల్లో చేర్పిస్తున్నారు.కారణాలు ఏవైనా తల్లిదండ్రులను ఒంటరి వారిని చేయడంతో వారు విసిగి వేసారి ఇంటి నుంచి వెళ్ళిపోవడమో,ఆత్మహత్యలకు పాల్పడడమో చేస్తున్నారు.వీరి స్థితిగతులు మార్చాలని ,తగిన చేయూత నిచ్చి అండగా నిలవాలని 2016 డిసెంబర్ 11 న పి.నర్సింహారావు అనే ఉన్నతాధికారి తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అనే ప్రభుత్వ గుర్తింపు సంఘంను ఏర్పాటు చేశారు. ఆ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సర్వే ప్రకారం వృద్ధులను వేధిస్తున్న వారిలో కొడుకులు 60 శాతం,కొడళ్లు 26 శాతం,కూతుర్లు 14 శాతం మంది ఉన్నారు. ,అసోసియేషన్ తరపున అన్ని జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నిరాదరణకు గురవుతున్న వయోధికులకు ఆసరాగా ఉంటూ ట్రిబ్యునల్ లో వారి తరపున కేసులు దాఖలు చేస్తూ పరిష్కరించదానికి కృషి చేస్తున్నారు.

**జగిత్యాల జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ సేవలు :-**

జగిత్యాల జిల్లాలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ను 2017 లో రిటైర్డ్ తహశీల్దార్ హరి ఆశోక్ కుమార్ జిల్లా అధ్యక్షుడుగా వివిధ కుల,మతాలకు సంబంధించిన వయోధికుల్తో ఏర్పాటు అయ్యింది. అప్పటి నుంచి నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తున్నారు. వీరి సేవలకు మెచ్చిన జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోనే ఆర్డీవో కార్యాలయంలో ఒక శిథిలావస్థకు చేరిన గదిని అసోసియేషన్ కార్యాలయంకు కేటాయించగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంజూరు చేయించిన నిధులు,హరి ఆశోక్ కుమార్ తన స్వంతముగా రూ.5 లక్షలు పెట్టి మరమ్మతులు చేయించారు.ఈ కార్యాలయంలోనే కనికరం లేని కొడుకులకు,కొడళ్లకు ,వారసులకు కౌన్సెలింగ్ చేస్తు నిరాదరణకు గురవుతున్న వయోధికులను తిరిగి ఆదరించేలా కృషి చేస్తున్నారు.జగిత్యాల పట్టణంలో ఓ వార్డుకు చెందిన వృద్ధుడు కొడుకు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఇంటిని వదలి వెళ్ళిపోయాడు.ఇదే పట్టణంలో నలుగురు కొడుకులు ఆమెకు వస్తున్న పెన్షన్ డబ్బుల కోసం చేయిచేసుకుంటూ, నిరాదరణకు గురిచేస్తు చివరికి ఊరవతల ఉన్న శ్మశాన వాటిక లో విడిచి వెళ్లగా ఆర్డీవో మధుసూదన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు కౌన్సెలింగ్ చేయగా వారి తల్లిని తమ ఇంటికి తీసుకెళ్లారు.జగిత్యాల జిల్లాలోని కోరుట్ల కు చెందిన ఓ కొడుకు వృద్ధ తండ్రిని పోషించక పోవడంతో ఆర్డీవో ను ఆశ్రయించారు.ఆర్డీవో ఇచ్చిన తీర్పు ను పాటించని ఆ కనికరం లేని కొడుకుకు 3 నెలల జైలు శిక్ష విధించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇద్దరు కూతుళ్లకు సమానంగా ఆస్తులు పంచి ఇచ్చినప్పటికీ తమ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కేసులో ఆర్డీవో మధుసూదన్ ఆ ఆస్తులను తిరిగి తండ్రి పేరిట మార్పు చేస్తామని హెచ్చరించడముతో పోషిస్తామని అంగీకరించారు. లిలిసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ కుమారుడు తన తండ్రి పేరిట ఉన్న ఆస్తులన్నీ తన పేరిట పట్టా మార్పు చేయించికొని నిరాదరణకు గురిచేస్తున్న పరిస్థితిలో ఆర్డీవో దృష్టికి తేగా ఆ కుమారునికి కౌన్సెలింగ్ ఇచ్చారు.జైలు శిక్ష,జరిమాన,ఆస్తి తిరిగి తండ్రి పేరిట మార్పు,గురించి ఆర్డీవో వివరించడంతో ఆ కుమారుడు పరివర్తన చెందాడు.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గొల్లపల్లి లో ఆస్తి వివాదం కారణంగా కొడుకు సింగరేణి రిటైర్డ్ కార్మికుడైన తన తండ్రి మధునయ్యను త్రోసి వేయగా కిందపడి మృతి చెందాడు. జమ్మికుంట లో ఓ వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.జగిత్యాల రూరల్ మండలంలో ఓ వృద్ధురాలు తాను పడుకున్న మంచాన్ని చితిగా భావించి నిప్పంటించికొని లోకాన్ని వీడింది.

**వృద్ధుల సంరక్షణ చట్టం ఇలా...**

వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని 2007లో వచ్చిన సీనియర్ చట్టం చెబుతోంది. ప్రతి రెవెన్యూ డివిజన్ స్థాయిలో ట్రిబ్యునల్ అధికారిగా ఆర్డీవో,అప్పిలేట్ ట్రిబ్యునల్ అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు. సొంత సంపాదనతో పోషించుకోలేని వయోధికులు తమ పిల్లల నుంచి పోషణ,వైద్య ఖర్చుల కోసం ఆర్డీవో ఆధ్వర్యంలో నడిచే ట్రిబ్యునల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.ఆస్తులని కూడా వెనక్కి తీసుకొనేలా ప్రభుత్వం చట్టాన్ని సవరించింది.వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో న్యాయవాదులకు వాదించే అవకాశం లేదు. సీనియర్ సిటీజేన్స్ కమిటీ, ,కౌన్సెలింగ్ ప్రతినిధులు వృద్ధ తల్లిదండ్రుల తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. 90 రోజుల్లో ఆర్డీవో కేసులు పరిష్కరిస్తారు.ఆర్డీవో తీర్పులు పాటించక పోతే వారికి 6 మాసాల వరకు జైలు శిక్ష వేసే వీలుంటుంది.2024లో ఆత్మహత్యలు,మిస్సింగ్ కేసులు. జగిత్యాల జిల్లా మిస్సింగ్ 00 ఆత్మహత్యలు 08 కరీంనగర్ జిల్లా..మిస్సింగ్ 27 ఆత్మహత్యలు 35 సిరిసిల్ల జిల్లా మిస్సింగ్ 00 ఆత్మహత్యలు 06 పెద్దపల్లి జిల్లా మిస్సింగ్ 04 ఆత్మహత్యలు 09. 2024 లో ట్రిబ్యునల్ కు అందిన ఫిర్యాదులు.జగిత్యాల జిల్లా వచ్చినవి 66 పరిష్కారం56 విచారణ దశ 10 కరీంనగర్ జిల్లా వచ్చినవి 48 పరిష్కారం 19 విచారణ దశ 25 సిరిసిల్ల జిల్లా వచ్చినవి 38 పరిష్కారం 12 విచారణ దశ26 పెద్దపల్లి జిల్లా వచ్చినవి 34 పరిష్కారం 18 విచారణ దశ 15

**సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి.**

**-సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ లు మా అసోసియేషన్ ప్రతినిధులు తీసుకెళుతున్న వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్నారు. మా అసోసియేషన్ డిమాండ్లు వయోధికులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి. అన్ని మున్సిపాలిటీల్లో వయోధికుల డే కేర్ కేంద్రాలను, వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఏజెన్సీ తో కొనసాగుతున్న హెల్ప్ లైన్ 14567 కు బదులుగా 100,104 మాదిరిగా ప్రభుత్వ హెల్ప్ లైన్ ను అందుబాటులోకి తేవాలి. వృద్ధులైన పురుషులకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. వయోధికులకు అన్నిప్రభుత్వ,కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు ప్రభుత్వం తరపున అందించాలి.కేంద్ర ప్రభుత్వం రైల్వే లో సీనియర్ సిటీజేన్లకు గతంలో కల్పించిన రాయితీలను పునరుద్ధరించాలి.వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 లో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలి.

**వయోవృద్ధులను విస్మరిస్తే శిక్షార్హులే..**

**-ఆర్డీవో మధుసూదన్,జగిత్యాల డివిజన్**



వయోవృద్ధులైన తల్లిదండ్రులను విస్మరిస్తే వారు శిక్షార్హులే..వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 ప్రకారం 6మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా సైతం విధించే వీలుంది.డివిజన్లలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ కేసులను సత్వరం పరిష్కరిస్తున్నాము. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,వారి కమిటీ ప్రతినిధులు వయోవృద్ధుల కేసుల్లో కౌన్సెలింగ్,కేసుల పరిష్కారంలో సహకరిస్తున్నారు.

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , ఫిబ్రవరి 12 :** మల్లాపూర్ మండలం లోని పాతదాంరాజ్ పల్లి లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.వారితో పాటు మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ నాయకులు ఇప్పపల్లి గణేష్,మొగిలి రాజేందర్,గోపిడి నరేష్,వీలాష్,ఎగ్యారపు నరేష్, ఐలయ్య,గాజుల రంజిత్,మామిడి రాజశేఖర్ రెడ్డి,బైండ్ల శ్రీకాంత్,ప్రశాంత్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ సన్నాహక సమావేశం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , ఫిబ్రవరి 12 :** మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ అధ్యక్షతన ఉపాధ్యాయుల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ సన్నాహక సమావేశం మెట్ పల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు ముఖ్య అతిథి టీచర్స్ జిల్లాకన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాసన్ పట్టుబద్రుల అసెంబ్లీ కన్వీనర్ దొనికెల నవీన్ పట్టుబద్దుల కన్వీనర్ పట్టణ కన్వీనర్ సింకేటి విజయ్ టీచర్స్ కన్వీనర్ పట్టణ కన్వీనర్ కలిగుట శ్రీకాంత్ వడ్డేపల్లి శ్రీనివాసన్ జిల్లా కన్వీనర్ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లు ఉపాధ్యాయుల సంక్షేమా హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిరంతరం కృషి చేస్తారని ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన రెండో పెండింగ్ పిఆర్సి ఫిట్మెంట్ డీఎస్ అమలుకు కృషి చేస్తారని అన్నారు అలాగే ఉద్యోగస్తుల పెండింగ్ బకాయిలు గురించి ప్రభుత్వం పై ఒత్తిడి ప్రైవేట్ ఉద్యోగులకు కనీస వేతనంతో పాటు వైద్య బీమా కోసం ప్రభుత్వంతో చర్చలు ఉపాధ్యాయుల సంక్షేమ హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు లిమల్కా కొమరయ్య చిన్న మైల్ అంజి రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రా ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

**-చిన్నారులచే వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 12 :** అర్బన్ మం అంభారిపేట లో కొండపైన స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి 25వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులు వివిధ దేవి దేవతలైన వేషధారణలతో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ పద్మావతి అమ్మవారు రాజరాజేశ్వర స్వామిరూపంలో అంగరంగ వైభవంగా నృత్యాలతో ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి.చుట్టుపక్కల గ్రామస్తులు చేరుకొని స్వామివారినీ దర్శించుకున్నారు.

# పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేస్తా...

## -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎలగొండ కృష్ణ హరి



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి 12 :** పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎలగొండ కృష్ణ హరి అన్నారు. బుధవారం కృష్ణహరి జగిత్యాలలో ఒక ప్రకటన విడుదల చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇండిపెండెంట్ గా మీ ముందుకు వస్తున్నానని మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పట్టభద్రులను కోరారు. 1992 నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా సేవలందిస్తున్నానని 1992 ఎన్ ఎస్ యు ఐ నుండి మొదలుకొని మండల యువజన కాంగ్రెస్ శాఖ అధ్యక్షునిగా 1998 కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడిగా, 2014-19 వరకు పెగడపల్లి మండలం బతికే పెల్లి ఎంపీటీసీగా, ధర్మపురి నియోజకవర్గ ఎంపిటిసి ల పోరం కన్వీనర్ గా జర్నలిస్టుగా ప్రజల సంక్షేమ కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రలు సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా ఇండిపెండెంట్ గా మీ ముందుకు వస్తున్నానని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కృష్ణహరి పట్టభధ్రులకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ సేవలందించని వారికి 2023 శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 13 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థులకు మద్దతు తెలుపని, ఏ రోజు కూడా భుజం మీద కాంగ్రెస్ కండువా కప్పుకోని, చేతి గుర్తుకే ఓటు అనని నాయకునికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని ఆయన ఆరోపించారు. కరీం నగర్ పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి నన్ను గెలిపించాలని కృష్ణహరి కోరారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 12 :** జగిత్యాల అర్బన్ మండలంలోని అంబారీ పేట గ్రామంలో, జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపెల్లి గ్రామంలో జరిగిన శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి బుధవారం జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మ గంగాధర్, ఆనందరావు, మాజీ ఏఎంసి చైర్మన్లు శీలం ప్రియాంక ప్రవీణ్, దామోదర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ సందీప్ రావు, మాజీ సర్పంచ్లు గంగాధర్, నడెం రత్నమాల శంకర్, బుర్ర ప్రవీణ్ గౌడ్, ఎల్ల గంగా నర్సు రాజన్న, లక్ష్మణ్ రావు,తిరుపతి,కమలాకర్‌రావు.గంగారెడ్డి,వెంకటేశ్వర్రావు,గంగారెడ్డి, ఆనందరావు, వొల్లెం మల్లేశం,సన్నితావు,ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 12 :** పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలని మెట్ పల్లి పట్టణ బిజెపి అధ్యక్షుడు బోడ్ల రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయుల సంక్షేమ, హక్కుల కోసం బిజెపి బలపర్చిన అభ్యర్థులు నిరంతరం కృషి చేస్తారని, ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన పెండింగ్ పిఆర్సి. ఫిట్మెంట్, డిఏల అమలుకు కృషి చేస్తారన్నారు. రాబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు చిన్న మైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్యల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డెపెల్లి శ్రీనివాస్,దోనికెల నవీన్, శ్రీకాంత్, వెంకట్రెడ్డి, సత్యనారాయణ గౌడ్, సాగర్, బోడ్ల నరేష్, సత్యనారాయణ, రఘు, రాఘవరెడ్డి, అనిల్,అశోక్, కృష్ణమూర్తి, లావణ్య, వరలక్ష్మి, రజిని, నర్సింహారెడ్డి, నగేష్, రాకేష్,రాజారెడ్డి, ఆనంద్,రూపేష్,లక్ష్మణ్,వేణుగోపాల్,విజయ్,హన్మాండ్లు,సతీష్, సాయిప్రసాద్, రాజయ్య, భాస్కర్, శ్రీనివాస్, నర్సయ్య,లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమగ్ర సంక్షేమ చట్టం తేవాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 12 :** కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకువచ్చి న్యాయం చేయాలనీ ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెగడ పల్లి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవనిర్మాణ కార్మికుల కరపత్రాలను నాయకులతో కలిసి భూమేశ్వర్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో ఉన్న కోట్లాది రూపాయలు ఇతర అవసరాలకు ప్రభుత్వం వాడకుండ కార్మికులకే చెందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.జగిత్యాల జిల్లాలో ఈనెల 22 న జరిగే కార్మికుల ఐక్యతను చాటే జిల్లా 3వ మహాసభలకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయగలరని భూమేశ్వర్ విజ్ఞప్తి చేశారు. కార్మికులకు నూతన లేబర్ కార్డులు జారీ, సహజ మరణానికి 5 లక్షలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలనీ,అర్హులైన కార్మికులకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలనీ భూమేశ్వర్ కోరారు.భవన నిర్మాణ కార్మికులకు ఆత్మీయ భరోసా ఇవ్వడంతో పాటు ప్రమాదా మరణానికి 10 లక్షలు ఇవ్వాలన్నారు. థంబ్ సిస్టం రద్దు చేసి, డెలివరీ ప్రసూతి యాభై వేలు ఇవ్వాలనీ, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 3వేల పెన్షన్ ఇవ్వాలనీ భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, ఏ ఐ టీ యు సీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, బొమ్మనశంకర్, బొమ్మన బాబు, సుంకే ప్రకాష్, బొమ్మన పురుషోత్తం,మల్యాల అంజయ్య, వడ్లూరి అంజయ్య, బొల్లం రవి, బైర అంజయ్య, బైరరాజ్ కుమార్, బొమ్మనశంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు తప్పవు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 12 :** ధర్మపురి పట్టణంలోని వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ హెచ్చరించారు. బుధవారం ధర్మపురి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి గౌతమ్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ సూచనలతో ధర్మపురి పురపాలక సంఘ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ విక్రయించే వివిధ దుకాణల తనిఖీ చేశారు. తనిఖీల్లో వివిధ షాపులలో ప్లాస్టిక్ వినియోగిస్తున్న వారికీ జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, వార్డ్ ఆఫీసర్ వెంకటేష్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన



**చురకలు విలేఖరి,జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 12 :** జగిత్యాల పట్టణ తారక రామ్ నగర్ లో బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో అయోడిన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోడిన్ అనేది ఆరోగ్యానికి ఎంతో అవసరమైన ఒక ఖనిజం లావణం. ఇది థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి చాలా ముఖ్యమైనదని మన శరీరంలో అనేక విధులను నియంత్రిస్తూ అవి జీవక్రియ పెరుగుదల మరియు అభివృద్ధి వంటివి ప్రాముఖ్యత అని అన్నారు. పిల్లల అభివృద్ధి గర్భధారణ సమయంలో మరియు బాల్యంలో అయోడిన్ సరైన ముత్తాతలు తీసుకోవడం పిల్లల శరీరాక మరియు మానసిక అభివృద్ధికి చాలా అవసరమని పాలు, పెరుగు చీజ్ వంటి పాల ఉత్పత్తులతో కూడా ఉంటుందని విద్యార్థులకు అవగాహన కోసం క్లుప్తంగా బోధించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ మహేష్, వేణు, ప్రతాప్ అంగన్వాడి టీచర్లు వసంత, రజిత, వనిత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను, నల్ల బిల్లు చెల్లించాలి కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , ఫిబ్రవరి 12 :** మున్సిపల్ కమిషనర్ మోహన్ మెట్పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజల నుండి ఇంటి పన్ను కలెక్షన్ రాబట్టటానికి కమిషనర్ పాల్గొన్నారు కమిషనర్ మాట్లాడుతూ మెట్పల్లి ప్రజలందరూ మున్సిపాలిటీకి ఇంటి పన్ను మరియు నల్ల బిల్లు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపినారు ప్రజలు ఇంతవరకు ఇంటి పన్ను గాని నల్ల బిల్లు గాని చెల్లించకపోతే చెల్లించగలరని తెలిపినారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బేగ్ ఆర్ఐ అక్షయ్ కుమార్ ముజీబ్ నవీన్ చిరంజీవి విజయ్ పాల్గొన్నారు.

## తోపుడుబండ్లపై ఆకస్మిక తనిఖీలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఫిబ్రవరి 12 :** స్పెషల్ ఆఫీసర్ ఆదేశం ప్రకారం మెట్ పల్లి పట్టణంలోని పలు దుకాణాలలో తోపుడుబండ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారుగా నాలుగు వేల రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలపడం జరిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించి జూటు బ్యాగులు వాడాలని తెలిపినారు దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ముజీబ్, పున్నం నాయక్, ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిత్యం ప్రజా పోరాటాలు చేస్తున్న కాంగ్రెస్

**-పది ఏళ్లుగా భూములు కబ్జాలు పెట్టి ఇసుక మాఫియాతో బాగా సంపాదించి దోడైనోళ్ళు మీరు..ప్రజా సమస్యలపై నిత్యం ప్రజా పోరాటాలు చేసి సన్న మైనోళ్ళం మేం**

**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది ఏళ్లుగా భూములు కబ్జాలు పెట్టి ఇసుక మాఫియాతో బాగా సంపాదించి దోడైనోళ్ళు మీరని ప్రజా సమస్యలపై నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా పోరాటాలు చేసి సన్న మైనోళ్ళం మేం కాంగ్రెస్ పార్టోల్లమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు అన్నారు. ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎల్లకాలం పేరు ఉండే విదంగా వివిధ రకాల పనులు చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని కులగనన సర్వే చేయించినప్పుడు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఎటు పోయింర్రు మళ్లీ సర్వే చేయించాలని అడుగుతుంర్రు సర్వే చేయడానికి ఎంత ఖర్చు అయితది మీకు తెలవదా అని ఆయన ప్రశ్నించారు.ఆగన్న,,,,, తప్పుడు ఆగాజం మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే మాట్లాడే స్థాయి నీది కాదని నీ స్థాయికి తగ్గట్టు మాట్లాడాలని లక్ష్మారెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ లాగా తప్పులు చేయం నీతి నిజాయితీ గల ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని లక్ష్మారెడ్డి అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మాట్లాడుతూ కుల గణనపై బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మరో నాయకుడు గూడూరి ప్రవీణ్ మాట్లాడడం శోచనయం అన్నారు. ప్రభుత్వం కుల గణన చేసి బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఓసీలు ఎంతమంది ఉన్నారని స్పష్టం చేయడం జరిగిందని ఏమైనా లోటు పాట్లు ఉంటే చెప్పాలని ప్రతిపక్షాలను అసెంబ్లీలో ముఖ్యమంత్రి మంత్రి మంత్రివర్గం సరిచేస్తామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఒకరోజు సర్వే చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి కులగనన చెప్పకుండానే అసెంబ్లీలో చర్చించకుండానే లాకర్లలో బీరువాల్లో పెట్టుకున్నారని ఆయన విమర్శించారు.సుప్రీంకోర్టు గనుక ఒకవేళ 50 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచాలని అంటె తమిళం నాడు ప్రభుత్వం 64% బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చినట్లు తెలంగాణలో ఇస్తాం బీసీలకు మాట ఇచ్చిన ప్రకారంగా ముఖ్యమంత్రి ఇద్దామని కృత నిశ్చయంతో ఉన్నాడని ఆయన చెప్పారుఅదేవిధంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంతో ధైర్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారని దీనిపై బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు, వీరికి బీసీలపై ఎంత ప్రేమ ఉందో తేటతెల్లమైందన్నారు.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడి పోయిన కూరగాయలతో సమానమని అన్నాడని గత పది ఏళ్ల కాలంలో రైతుల కోసం విద్యార్థుల కోసం ప్రజల కోసం రాదనుకున్న సిరిసిల్ల జిల్లా సాధన కోసం ఓడిపోయినప్పటికీ కేకే మహేందర్ రెడ్డి అన్నతో కలిసి ఓడిపోయినామని ఇంట్లో పడుకోకుండా ప్రజల మధ్యల ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేసినోళ్ళం వాడిపోయిన పిందె లెక్క కాక భూ కబ్జాలు ఇసుక మాఫియా తో దోపిడీ చేసి సంపాదించి పందికొక్కుల్లా బలిసిన మీకు ఎట్ల కనిపిస్తామని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిర్చి రైతు రోడ్డు ఎక్కిన ఫోటోలను ట్విట్టర్ టిల్లు ఓ తెలు గు ఛానల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వంపై నిందలు వేసి రెండు మూడు గంటలు ప్రచారం చేసి నిజమేందో తెలుసుకుని ట్విట్టర్ టిల్లు తొలగించి నాడని అదేవిధంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎంతో తెలుస్తుంది ఎంతో మంచోడు అను కుంటే సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన కనకవ్వ అనే మహిళా రైతు కు పదకొండు గంటల వ్యవసాయ భూమి ఉండగా ప్రభుత్వం 1650 రూపాయలు రైతు భరోసా కింద ఆమె బ్యాంకు అకౌంట్ లో వేస్తే ఆమెకు 30 గుంటల వ్యవసాయ భూమి ఉందని ఇది కాంగ్రెస్ రైతు భరోసాని విష ప్రచారం చేశాడని ఆయన గుర్తు చేశారు.అధికారం కోల్పోయామని అధికారం కోల్పోయిన నాటి నుండి నేటి వరకు వారు ఇష్టమొచ్చినట్లు మాట్లా డుతున్నారని దీనిని ప్రజలు గమనిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సామాన్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మొదలు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు మేము పాల కులం కాదు సేవకులం అన్నట్లే ప్రజా పాలన పనిచేస్తుందని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి పొన్నాల తిరుపతిరెడ్డి సూడిది రాజేందర్, గణపతి నాయక్ మెండే శ్రీనివాస్ యాదవ్, శెట్టి పల్లి బాలయ్య,మర్రి నారాయణరెడ్డి , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, రైతు కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగ గిరిధర్ రెడ్డి , వంగ మల్లారెడ్డి, నాయ కులు బందారి బాల్రెడ్డి,గుర్రం రాములు నంది కిషన్ ఎడ్ల రాజకుమార్, గుల్లపల్లి మల్లేశం,రొడ్డ రామచంద్రం , గంట ఆంజనేయులు గౌడ్ పందిర్ల సుధాకర్ గౌడ్,మాజీ సర్పంచులు గుల్లపల్లి మల్లేశం, రవీందర్ గుప్తా కదిరే శ్రీనివాస్ గౌడ్ , గుడ్ల శ్రీనివాస్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి , పద్మా రెడ్డి , మిర్యాల్కర్ చందు , రేసు శంకర్ , బాల్ చందర్ యాదవ్ , పద్మా రెడ్డి ఇలియాస్, చెరుకు ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు క్రాసింగ్‌ల వద్ద రిక్వెస్ట్ స్టాపు ఏర్పాటు

**-ఆర్టీసీ డిపో మేనేజర్ లకు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ చైతన్య యూత్ ప్రతినిధులు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్, కిష్టంపల్లి, క్రాసింగ్ కూడలి వద్ద ,రిక్వెస్ట్ స్టాపు ఏర్పాటు చేసినందుకు టిజిఆర్ టిసి డిపో మేనేజర్ లకు రాచర్ల గొల్లపల్లి అంబేద్కర్ చైతన్య యూత్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.గత కొద్ది రోజులుగా అంబేద్కర్ నగర్,ఎల్లారెడ్డిపేట కిష్టంపల్లి, క్రాసింగ్,రాచర్ల జూనియర్ కాలేజ్ విద్యార్థులు,ప్రయాణికులు, కిలో మీటర్ మేర వరకు నడిచి వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేది..దీనిని దృష్టిలో పెట్టుకొని అంబేద్కర్ చైతన్య యూత్ ప్రతినిధులు , కరీంనగర్ 1 రాజన్న సిరిసిల్ల,కామారెడ్డి డిపో, మేనేజర్ గార్లను కలిసి వినతి పత్రం ఇవ్వగానే పర్మిషన్ ఇవ్వడం జరిగింది.ఈ ఓపెనింగ్ కార్యక్రమం అంబేద్కర్ చైతన్య యూత్ ప్రెసిడెంట్ అందె బాబు, వైస్ ప్రెసిడెంట్ అందె ప్రవీణ్, చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాచర్ల గొల్లపల్లి గ్రామ ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,అంబేద్కర్ చైతన్య యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# జేహెచ్ఐ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 12 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 15న జమాత్ ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మెగా క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని టిఎంఆర్ఈఎస్ కౌన్సిలర్ జే హెచ్ ఐ జమాతే ఇస్లామి హింద్ ఉపాధ్యక్షుడు ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ పాల్గొన్నారు.జమాతే ఇస్లామీ హింద్, పెద్దపల్లి యూనిట్ మెగా హెల్త్ క్యాంప్ ను ఫార్చ్యూన్ హాస్పిటల్, కరీంనగర్ తో కలిసి శనివారం, 15వ ఫిబ్రవరి ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 4:00 వరకు పెద్దపల్లి లోని ఫారాన్ కాంప్లెక్స్, లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఉచిత వైద్య సేవలు – ప్రముఖ నిపుణుల సహాయంతో : డీఎం కార్డియాలజిస్ట్ (హృదయ సంబంధిత చికిత్స) జనరల్ మెడిసిన్ (సాధారణ ఆరోగ్య సమస్యలు) ఆర్థోపెడిషియన్ (ఎముకలు & కీళ్ల సమస్యలు) ఆప్తామాలజిస్ట్ (ఉచిత కంటి శస్త్రచికిత్సలి)డెంటల్ సర్జన్ (పళ్లు & నోటి సంబంధిత చికిత్స) ఎండి పీడియాట్రీషియన్ (శిశువుల & పిల్లల ఆరోగ్య సేవలు) గైనకాలజిస్ట్ (మహిళల ఆరోగ్య సేవలు)ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసీజీ మరియు 2 డి ఈకోఉచిత షుగర్ టెస్ట్ (ఫాస్టింగ్ & పోస్ట్ లంచ్)ఉచిత మెడిసిన్స్ పంపిణీ ఉచిత కంటి శస్త్రచికిత్స మరియు ఉచిత ప్రయాణ సౌకర్యం ముందస్తు నమోదు చేసుకోవాలని కోరారు.నమోదు & వివరాల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 9849607860 కాల్ చేసి సంప్రదించాలని కోరారు.ప్రముఖ వైద్యులను సంప్రదించండి, ముఖ్య పరీక్షలు చేయించుకోండి, కంటి శస్త్రచికిత్స పొందాలని అన్నారు. మరియు అవసరమైన మందులు పొందండిఅన్నీ ఉచితంగా ఏర్పాటుచేశమని జాతీయ కార్మిక నేత క్వాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ కౌన్సిలర్ -జే హెచ్ ఐ-వైస్ ప్రెసిడెంట్ -జమాత్ ఇ ఇస్లామీ హింద్ ఆరోగ్యం మన సంపద – దాన్ని కాపాడుకుందాం అని అన్ని వర్గాలను ప్రజలను కోరినారు .

# అర్చక రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య

**-శ్రీ మహా గణపతి, శ్రీ భిక్షశ్వర ఆలయాల అర్చకులు పల్లి రాము, సంజీవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 12 :** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పైజరిగిన దాడి చాలా తీవ్రమైన హేయ మైన చర్య గా మంథని పట్టణంలో గల శ్రీ మహా గణపతి దేవాలయాల అర్చకుడు పల్లి రాము, శ్రీ బిక్షేశ్వర స్వామి ఆలయ పూజారి పల్లి సంజీవ్ లు అభివర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఆలయానికి ప్రధాన అర్చకుడుగా స్వామివారికి సేవ చేస్తున్న రంగరాజన్ పై రామరాజ్యం పేరుతో దాడి చేయడం చాలా దారుణ మన్నారు. అసలు ఆలయ పురోహితుడు చేసిన తప్పిదం ఏమిటని వారు ప్రశ్నించారు. దాడి చేసిన రాఘవ రెడ్డి రామరాజ్యం గ్రూప్ యొక్క లక్ష్యమే మిటని వారు నిడదీశారు. రామరాజ్య స్థాపనకు రంగరాజన్ ఏమైనా అడ్డు పడ్డాడా ? ఏ రోజైనా ఆ రామరాజ్య ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రవర్తించాడా? తన ఆలయ నిర్వహణ పనులేవో తాను చేసుకుంటున్న అర్చకుని మీద శారీరక దాడి చేయడం ఎంతవరకు సమం జసము అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు అర్చకుడు అనే విషయాన్ని పక్కకు పెడితే, ఒక వ్యక్తి మీద మరొక వ్యక్తి శారీరక దాడికి పాల్పడడం అంటే అతని ప్రాథమిక హక్కులకు విఘాతం కల్పించడమేన న్నారు. ఇంకా కఠినంగా చెప్పాలంటే అతని మీద అది ఒక హత్యా ప్రయ త్నము లాంటిదని, ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడుతూ, ఆ చర్యలను సమర్థించుకోవడానికైనా లేదా మద్దతు కూడగట్టుకోవడానికైనా రామరాజ్యం అనే సంస్థ తరఫున తామే ఈ పని చేశామని నిర్భీతిగా బాహటం గా చెప్పుకోవడం ప్రజాస్వామ్య దేశంలో ఒక క్రూరమైన స్పందనను బాహటంగా ప్రకటించడమే అవుతుందన్నారు. ఇలాంటి చర్యలు ఎవరు ఎవరి మీద చేసినా దానికి సభ్య సమాజం మద్దతు ఉండదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇలాంటి దాడులు తిరిగి నిర్వహిస్తామని భావిస్తే అది పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఆలయ పురోహితునిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి ఇకముందు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా దుండగులకు కఠిన శిక్షలు అమలు చేయాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# తాసిల్దార్‌ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 12 :** రామగిరి మండలం నూతన తాసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి. సుమన్ ను జల్లారం మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలుపటేల్ బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట చందనాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి పురుషోత్తం రావు, జల్లారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మల్లెపల్లి స్వామి, చింతల చంద్రయ్య ఉన్నారు.

# అల్లాహ్ మన్నింపు లభించే రేయి.. షబేబరాత్

'నానొకసారి అర్ధరాత్రి నిద్రలేచి చూసేసరికి నా ప్రక్కన ప్రవక్త కనపడ లేదు.నేను వెతుక్కుంటూ బయటికి వెళ్లాను.జన్నతుల్ బఖీ అనే ఖనన వాటికలో సమాధుల మధ్య ప్రవక్త (స) కనిపించారు. హుటాహుటిన ఆయన దగ్గరికి వెళ్లాను. నన్ను చూసిన ప్రవక్త (స) 'ఆయిషా!నన్నే అనుమానిస్తున్నావా? అల్లాహ్ మన్నింపు, కారుణ్యం కురిసే రేయి ఇది, అందుకే ఈ సమాధుల్లో శాశ్వతంగా నిద్రిస్తున్న వారి మన్నింపు కోసం అల్లాహ్ ను వేడుకుంటున్నాను." అని తన సతీమణికి వివరణ ఇచ్చారు ముహమ్మద్ ప్రవక్త (స) షాబాన్ నెల 15వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇస్లామీయ చరిత్రలో నిలిచిపోయింది. రమజాన్ నెలకు 15రోజుల ముందు జరిగిన ఈ ఘటనను 'షబే బరాత్'గా జరుపుకుంటారు. ఆ రోజు రాత్రంతా జాగారం చేస్తూ మసీదుల్లో నమాజులు ఆచరిస్తారు. తమ పూర్వీకుల సమాధుల ను సందర్శిస్తారు.వారి మగ్ఫిరత్ (మన్నింపు)కోసం దుఆ చేస్తారు. దుఆ అంటే వేడుకోలు అని అంటారు. ప్రవక్త (స)షాబాన్ నెల తొలి పదిహేను రోజులు ఉపవాసాలు పాటించి రమజాన్‌కు సంసిద్ధులయ్యేవారు. శు భాలు సమృద్ధిగా వర్షించే షాబాన్ నెలలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదు. రంజాన్ నెలను స్వాగతించే విధంగా ఎవరికి వారు సన్నద్ధం కావాలి.

వీలైనన్ని ఎక్కువ ప్రార్థనలు చేసి దైవసాన్నిధ్యాన్ని పొందాలి' అంటారు అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మలై) మహనీయులు.సమాధులను సందర్శిం చడం వల్ల కనువిప్పుకలుగుతుందని ఉలమాలు షబే బరాత్ సందేశాన్ని వివరిస్తారు. ఖబరస్తాన్‌లో ప్రవేశించే టప్పుడు 'అస్సలాము అలకుం యా అహలల్ ఖుబూర్' అని చెప్పుకుంటూ లోనికి ప్రవేశించాలి.సమాధుల్లో నిద్రిస్తున్న వారలారా మీపై శాంతిశు భాలు కురియుగాక అన్నది దాని అర్థం. 'కాసేపు ఖబరస్తాన్‌లో మౌనంగా కూర్చోండి. సమాధుల్లో ఉన్న మౌన సందేశాన్ని వినండి' అని మౌలానా జలాలుద్దీన్ రూమీ చెబుతారు. 'మన తుది ప్రయాణం సమాధి, కొన్ని మంచి పనులైనా చేసుకో. ఒకరింటికి వెళ్లిన ప్పుడు ఒట్టి చేతులతో వెళ్లం కదా' చివరి మజిలీకోసం ఏర్పాట్లు చేసుకోవాలని ఉలమాలు చెబతారు.

**ఖబరస్తాన్ సందర్శన..**

షబేబరాత్ రాత్రి మస్జిదులన్నీ నమాజీలతో కళకళలాడతాయి. రాత్రంతా జాగారం (షబేబరాత్) చేసి ఫజర్ నమాజు తరువాత చనిపోయిన తమ పూర్వీకుల సమాధులను సందర్శి స్తారు.ఎప్పుడూ నిర్మానుష్యంగా ఉండే ఖబరస్తాన్ లు సందడిగా కనిపిస్తాయి. తమ వారి సమాధుల వద్ద కూర్చుని వారి మగ్ఫిరత్ కోసం దుఆలు చేస్తారు. ఇంకొంతమంది పిల్లలతో కలసి వచ్చి తమవారి సమాధులను, వారి బంధుత్వ సంబంధాలను వివరించే ఘటనలు ఈ షబేబరాత్ రోజు కనిపి స్తాయి.కనువిప్పు కోసం సమాధుల ను సందర్శించడం ప్రవక్త (స) సంప్రదాయం.

మరణానంతర జీవిత పాఠాన్ని మననం చేసుకునేందుకు ఖబరస్తాన్ జియారత్ (సందర్శనం) చేయడంలో తప్పులేదు. 'అస్సలాము అలకుం యా అహలల్ ఖుబూర్' అని చెప్పుకుంటూ ఖబరస్తాన్ లోనికి ప్రవేశించాలి. 'ఓ సమాధి వాసులారా మీపై అల్లాహ్ శాంతిశు భాలు కురియుగా' అన్నది దాని అర్థం. 'గర్వం తలకెక్కితే ఓ సారి ఖబరస్తాన్ వైపు చూడు' అంటారు. నిజమే మరి. ఒకప్పుడు పెద్ద పెద్ద బంగళాల్లో విలాసాలు అనుభవించిన వారు ఈ రోజు ఇలా మట్టిలో కలిసిపోయారు. ప్రతీ ఒక్కరి గమ్యస్థానం సమాధి అనే చీకటి కుహూరమేకదా అని పునశ్చరణ చేసుకోవాలి. 'కాసేపు ఖబరస్తాన్ లో మౌనంగా కూర్చోండి. సమాధుల్లో ఉన్న మౌన సందేశాన్ని వినండి' అని మౌలానా జలాలుద్దీన్ రూమీ చెప్పారు. ఖబరస్తాన్ లు కేవలం వయసుమీరిన పెద్దవారితోనే నిండి లేవు. ఎంతోమంది యువకులు శాశ్వతంగా నిద్రిస్తున్నారు. 'మేం యంగేజ్ లో ఉన్నాం కదా, వృద్ధాప్యంలో తౌబా చేసుకుందామను కునే వారికి కనువిప్పు కలిగించే సమాధులూ ఉన్నాయి. 'మన తుది ప్రయాణం సమాధి, కొన్ని మంచి పనులైనా చేసుకో. ఒకరింటికి వెళ్లినప్పు డు ఒట్టి చేతులతో వెళ్లం కదా' అని మీర్జా గాలిబ్ తనదైన శైలిలో చివరి మజిలీకోసం ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. 'బ్రతికనన్నాళ్లూ నువ్వు తక్కువ నేను ఎక్కువ అని పోట్లాడుకున్న వాళ్లు ఇప్పుడు అంతా ఒకే వరుసలో గొయ్యిలో పడుకున్నారు' అనే విషయం ఈ షబేబరాత్ సందేశమిస్తుంది. అందుకే వారానికో, నెలకోసారైనా ఖబరస్తాన్ లను సందర్శిస్తే మన విశ్వాసాన్ని రీచార్జ్ చేసుకోవచ్చు.



**ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్**
**అధ్యక్షులు మజ్లీస్ తహాఫుజ్ ఖత్మే నవత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

# సింగాపురంలో...కన్నుల పండుగగా.. వెంకటేశుని కల్యాణం

**-మూడు రోజులపాటు భక్తులను అలరించిన బ్రహ్మోత్సవాలు**
**-పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 12 :** హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. వివాహ



ఘట్టాలను, కన్యాదాన ఫలితాన్ని పుణ్యాన్ని వివరిస్తూ వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మ వ్యాఖ్యానం భక్తులను కట్టిపడేసింది. కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, ఇంద్రనీల్, వొడితల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇంతకుముందు మూడు రోజులు జరిగిన హోమ కార్యక్రమంలో భాగంగా.. పూర్ణాహుతి కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య జరిగింది. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన బ్రహ్మోత్సవాలు బుధవారం సాయంత్రం ముగిశాయి. మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో, రంగవల్లులతో తీర్చిదిద్దారు. స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. వేద పండితులు పణతుల మేఘ రాజ్ శర్మ, కశ్యప్ శర్మ, కషోజ్జల రాజేశ్వర్ శర్మ, పనతుల కిరణ్ శర్మ, ఆలయ అర్చకులు రఘునాథ ఆచార్యులు, భరత్ ఆచార్యులు, పందిళ్ళ విజేందర్ శర్మ, పందిళ్ళ చంద్రశేఖర శర్మ తదితరులు వేద పఠనం చేశారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 12 :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ తనదైన శైలిలో సహాయం చేస్తున్నారు. బుధవారం మంథని నియోజకవర్గం పలిమెల మండలం పలిమెల గ్రామానికి చెందిన మేడిగడ్డ వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య



చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం నిమిత్తం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహాయకులు మహేందర్ ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంటనే స్పందించి ఆదుకున్నందుకు మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పైన ప్రశంసల వర్షం కురిపించారు.

## జోరుగా సమ్మక్క సారలమ్మ మొక్కులు

**-పెంచికలపేట, గుండారం గ్రామాల్లో మినీ సమ్మక సాలమ్మ జాతర**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 12 :** కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో గూండారం గ్రామాల్లో మినీ సమ్మక్క సాలమ్మ జాతరలో కొనసాగుతున్నాయి. అలాగే కమాన్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీ సమ్మక్క సారలమ్మ మొక్కులు జోరుగా కొనసాగుతున్నాయి. ఆయా అమ్మవార్ల గద్దల వద్ద ప్రజలు భారీ ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారంలో జాతర నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి లో శ్రీ సమ్మక్క సాలమ్మ మినీ జాతర నిర్వహించుకోవడం మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా గ్రామాల్లో ప్రజలు సమ్మక్క సారలమ్మ లకు మొక్కుకొని కోళ్లను సమ్మక్క సారలమ్మ దేవుళ్ళకు మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది. దీంతో గ్రామాల్లో ఎటు చూసినా మేకలు కోళ్లతో మొక్కులు ముక్కి వనదేవతలను మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. పెంచికలపేట మరియు గుండారం గ్రామాల్లో మినీ సమ్మక్క సారలమ్మ జాతరలను నిర్వహించడం జరుగుతోంది. దీంతో గద్దెల వద్ద ప్రజలు మొక్కులు చెల్లించుకొనుచున్నారు. అలాగే గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి చికెన్ మటన్ వాసనలు గుమగుమలాడుతున్నాయి. బాగా ఆయా గ్రామాల్లో నిర్వాహకులు ఏర్పాట్లను చేశారు.

## ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**-మాస్టర్ ట్రైనర్లు,ఆర్ఓలు, ఏఆర్ఓలకు శిక్షణ**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 12 :** ఆర్ఓలు, ఏఆర్ఓలు ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్లు సూచించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల విధుల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం రిటర్నింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ లకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ, ఎన్నికల విధులను ఎంతో జాగరూకత తో నిర్వర్తించాలని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీని, పార్టీ గుర్తుల కేటాయింపు బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు మోడల్ కూడా కండక్ట్ తదితర అంశాలపై పది మంది మాస్టర్ ట్రేడర్లు వివరించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.ఈ శిక్షణ తరగతుల్లో జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మాస్టర్ ట్రైనర్లు, ఆర్ఓలు, సహాయ ఆర్ఓలు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఫిబ్రవరి 12 :** మల్లాపూర్ మండలంలోని పాతధాంరాజ్ పల్లి, గొర్రెపల్లి, వివిరావుపేట గ్రామాలలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి జాతర



మహోత్సవాలలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

# జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 12 :** జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక మొబైలైజేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని సార్దపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారు పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ గారు కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం



జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.ఈ శిక్షణలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆకస్మిక తనిఖీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 12 :** గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్లారెడ్డిపేట ముచ్చర్ల ఆరోగ్య ఉపకేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత అకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు.లింగన్నపేట మల్లారెడ్డిపేట, ముచ్చర్ల లలో తనిఖీలలో రికార్డులను జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లోని రికార్డులను పరిశీలించి, వాక్సినేషన్ లో పిల్లలకు అందించే టీకాలు వారి వయసును బట్టి 0-5పిల్లలకు క్రమ పద్ధతిలో, సరియైన రీతిలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా టీకాలు వేయించాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని తీవ్రంగా మందలించి, పద్ధతి మార్చుకోకపోతే తగిన చర్యలు గైకొంటామని హెచ్చరించడమైనది. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరియు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా మందులు, కుక్క కాటు రేబిస్ వ్యాక్సిన్ ను, పాము కాటు వ్యాక్సిన్ ను అన్ని ప్రాథమిక కేంద్రాల్లో అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రాథమిక



కేంద్ర వైద్యాధికారులకు సూచించినారు. గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనం రహదారి లోపాలను, అంబులెన్స్ వచ్చే విధంగా రహదారి మరమ్మత్తుల గురించి మండల ప్రజా పరిషత్ అధికారికి నివేదిక అందించవలసిందిగా వైద్యాధికారికి సూచించినారు.

## మిషన్ భగీరథ నీళ్ల పైపు లైన్ లీక్



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 12 :** మల్లాపూర్ మండలంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి కాలనీలు కంపుకొడుతున్నాయి. మండలంలోని గొర్రెపెల్లి గ్రామంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్ల పైపు లైన్ లీకేజీతో తాగునీరంతా వృధాగా పోతుంది. బురద నీళ్లు గుంతలో ఉండడంతో దోమలకు అవాసంగా నిలుస్తున్నాయి. గ్రామస్తులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టికి పైప్ లీకేజీలను మరమ్మత్తులు చేయడంలో విఫలమవుతున్నారు. పంచాయతీల పాలకవర్గం లేకపోవడం ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు స్థానికంగా ఉండకపోవడంతో గ్రామాల్లో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికైన కార్యదర్శి, ప్రత్యేకాధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపు లైన్ లికుతో పాటు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించి సహకరించాలి

**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 12 :** పట్టణ అభివృద్ధికి ఇంటి యజమానులు సకాలంలో ఇంటి పన్ను చెల్లించి సహకరించాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ తెలిపారు. బుధవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మార్చి 31 ఆర్థిక సంవత్సర ముగింపు సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి పన్ను, నల్ల బిల్లులు చెల్లింపులతోపాటు దుకాణ యజమానుల లైసెన్సు ధ్రువపత్రాలు గడువు ముగింపులోపు పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర

**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 12 :** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారు ప్రాంతంలో గుట్టపై వెలసిన గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర



మహోత్సవం మాఘ పౌర్ణమి బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శా... స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహాయంతో భక్తులందరికీ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ జాతర మహోత్సవానికి రాయికల్ మండలం తో పాటు మల్లాపూర్ మండలం పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఖయ్యూం,తాజా మాజీ ఎంపీటీసీ కొమ్ముల రాధా ఆది రెడ్డి,నాయకులు మరి పెల్లి శ్రీనివాస్,కనపర్తి శ్రీనివాస్,రాజ రెడ్డి,బోడగం అంజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి జాతరలో పాల్గొన్న జువ్వాడి

**చురకలు విలేకరి, కోరుట్ల , ఫిబ్రవరి 12 :** కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ



జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజ కార్యక్రమం పాల్గొని, రథోత్సవంలో పాల్గొన్నారు. జాతరలో అన్నదాన కార్యక్రమాన్ని ఎన్మమనేని తిరుపతి రావు నిర్వహించారు. వెంకటేశ్వర సేవా సమితి సంఘ సభ్యులు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ జాతరలో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ ఏలేటి భూమరెడ్డి, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానాల వాసికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 12 :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన మ్యాక మంజుల వృక్షశాస్త్ర విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. బుధవారం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ ప్రకటన జారీ ప్రకటన చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.రజిని పర్యవేక్షణలో మ్యాకల మంజుల అప్లికేషన్ ఆఫ్ అనాక్సిజెనిక్ ఫోటో ట్రాఫిక్ బాక్టీరియా



యాస్ బయోఫెర్టిలైజర్ ఆన్ కాప్సికం యాన్యుమ్మై పరిశోధనలు చేశారు. దీంతో పచ్చిమిర్చి రైతులకు రాబడి ఎక్కువగా రావడంతో పాటు ఎండు మిర్చి ఎక్కువ రోజులు నిల్వ ఉంచడానికి ఉపయోకరంగా ఉంటుందని మ్యాకల మంజుల తెలిపారు. డాక్టరేట్ పొందిన మ్యాకల పంజాలను పలువురు నాయకులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వస్థలానికి చేరిన మృతదేహం

**-కన్నీరుమున్నీరుగా రోధించిన కుటుంబసభ్యులు**

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 12 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుజారీపేటకు చెందిన మహమ్మద్ ముక్తార్ (28) ఉపాధి నిమిత్తం దుబాయికి వెళ్లి గత శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. దుబాయి నుండి ముక్తార్ మృతదేహం స్వస్థలమైన జగిత్యాలకు బుధవారం చేరుకోగా కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా రోధించారు.



ఒక్కగానొక్క కుమారుడు ఉపాధి నిమిత్తం దుబాయికి వెళ్లి విగతజీవిగా తిరిగి రావడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ మృతులకు అందిస్తున్న రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## యువతి వివాహానికి పుస్తె,మట్టెలు అందజేత

**చురకలు విలేకరి, మెట్పల్లి, ఫిబ్రవరి 12 :** మెట్పల్లి పట్టణంలోని డిడినగర్కు చెందిన సంపంగి ఎల్లయ్య సాయమ్మ దంపతుల కుమార్తె రమ్య వివాహానికి ఫ్రెండ్స్ చారిటేబుల్ ట్రస్టు సభ్యులు అండగా నిలిచారు. బుధవారం



యువతి వివాహానికి ట్రస్టు తరుపున పుస్తె, మట్టెలు, పట్టుచీర, నిత్యావసరాలను కుటుంబసభ్యులకు మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్, గంగారెడ్డి, చాట్ల గణేష్, పిప్పర నరేష్, వెంకటేష్, మణదీప్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో... బేటి పడావోపై అవగాహన



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 12 :** ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో... బేటి పడావో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపివో వీరలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుంటూ, సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. బాలల పరిరక్షణ విభాగం హెల్ప్ లైన్ 1098ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో బాల్య వివాహాలతో బాలికల హక్కులకు భంగం కలుగుతుందని, 21 ఏళ్లు వచ్చే వరకు వివాహాలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రావణ్, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**-బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



**చురకలు విలేఖరి చిగురు మామిడి ఫిబ్రవరి 12 :** చట్టసభల్లో ప్రశ్నించే గొంతుక,బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణకు తొలి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని హుస్నాబాద్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అదిలాబాద్, కరీంనగర్,నిజాంబాద్ ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పులి ప్రసన్న హరికృష్ణ మాజీ ప్రొఫెసర్ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసేందుకు తనకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగాన్ని రాజీనామా చేసి,ఇంకా 19సంవత్సరాలు సర్వీస్ ఉన్న, విద్యారంగంలో ఉన్న సమస్యలపై కొట్లాడేందుకే పోటీ చేయడం జరుగుతుందన్నారు.ప్రసన్న హరికృష్ణ ఉన్నత విద్యావంతులు,బీసీ సామాజిక వర్గం కు చెందిన వారని,గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ గ్రూప్ ఫోర్ అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఎంతోమంది విద్యార్థులకు తను అందించిన మెటీరియల్ ద్వారా,కోచింగ్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడానికి సహాయం చేశారని తెలిపారు.తెలంగాణ శాసన మండలికి ఎటువంటి సేవ ప్రజలకు చేయని వారు ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రధాన పార్టీలకు సంబంధించి ఎన్ని డబ్బులు ఇచ్చిన పట్టభద్రులు తీసుకుని,సేవ చేసె అటువంటి సేవ భావం ఉన్న నాయకులను గెలిపించుకోవాల్సిందిగా పట్టభద్రులను కోరారు.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యకు అరకొర నిధులు కేవలం ఏడు శాతం మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో విద్యాలయాలు బాగుపడాలంటే బడ్జెట్లో పదిహేను శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేటు రంగాలలో ఉద్యోగుల భద్రత,ఆరోగ్య భద్రత మెరుగు పడాలంటే ప్రశ్నించే గొంతులను చట్టసభలకు పంపాలని బీసీ సంఘాల పక్షాన కోరడం జరుగుతుందన్నారు.ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గ పరిధిలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ,ఓసి వర్గాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా గెలిపించాలని కోరడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,సంగం రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి మల్లేశం,కళ్ళు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య, బీసీ నాయకులు తాళ్లపల్లి వెంకటేష్, హుస్నాబాద్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు కన్నోజు చొక్కా చారి, హుస్నాబాద్ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు పూదరి రవీందర్ గౌడ్,ముంజ నారాయణ, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని చిత్తుగా ఓడించాలి

**-పేదల రక్తాన్ని పీల్చి పిప్పి చేసిన నరేందర్ రెడ్డి**
**-పట్టభద్రుల సమస్యలను పరిష్కరిస్తాడా..?**
**-పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీసీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను గెలిపించాలి**
**-తీన్మార్ మల్లన్నటీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 12 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేంధర్ రెడ్డి తన విద్యా సంస్థలను కాపాడుకోవడానికే రాజకీయ రంగును పూసుకుని నాటకం ఆడుతున్నాడని తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అద్యక్షుడు అఖిల్ పాషా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నడూ కనబడని వ్యక్తి పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవికోసం ఇన్నాళ్ల నుండి ప్రజలను పీడించి, పేదల రక్తం తాగి కూడబెట్టిన డబ్బు సంచులతో రాజకీయ ముసుగులో ప్రవేశించి తాము అనేక సేవలు చేశా మంటూ విషప్రచారంతో విద్యావంతులను పక్కదారి పట్టించేందుకు డబ్బు మూటలను విసురుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులు ఆర్థిక పరిస్థితులు సరిగా లేక, విద్యసంస్థలలో ఫీజులను కట్టలేని పరిస్థితులలో కొంత మేరకు తగ్గించమని కాళ్ళ, ఎల్లా పడ్డాకుడా కనికరించని వారు వారి స్వార్థ రాజకీయాలకోసం ఉచిత విద్యను అందించా మని, ఇక ముందు అందిస్తామని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఒకవేళ తాము అన్నట్టు నిజంగానే ఉచిత విద్యను అందించిన వారైతే ఎటువంటి ప్రచారం లేకుండా గెలవాలని, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ తిరగడం ఎందుకని ప్రశ్నించారు. సేవ చేయాలనే అలోచన ఉంటే కరోనా టైంలో ఈ బడా నాయకులు ఎక్కడ ఉన్నారని నిలదీసారు. యువతను, పట్టభద్రులను తప్పుదారి పట్టిస్తున్నప్పటికీ ఎవరు నమ్మే పరిస్థితి లేదనే విషయాన్ని గ్రహించి, కొంత మంది పాఠశాలలు, కళాశాలల యజమానులను ఏజెంట్లుగా మార్చి, డబ్బుల పంపిణీకి తెరలేపారని ఆరోపించారు. పట్టబద్రులంటే విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, ప్రశ్నించే నిరుద్యుగులు అలోచించి ఓటు వేస్తారని నీ స్వార్థ రాజకీయాలు పట్టభద్రుల బొంద పెడతారని మండి పడ్డారు. డబ్బు రాజకీయాలను బొందపెట్టి, సరైన పాలన అందించే దిశగా తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లాలో పనిచేస్తుందని తెలిపారు. అందులో భాగంగా ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి విద్యా ఉద్యోగ జీవితాన్ని రాజీనామా చేసి శాసన మండలిలో రాష్ట ప్రజల పక్షాన ప్రశ్నిస్తా, నిరుద్యోగుల కు అండగా నిలబడుతానని రాజకీయాల్లోకి వచ్చిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణను గెలిపించే దిశగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# వరి పంటలకు 20 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

**-భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండిపోతున్నాయి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** భూగర్భ జలాలు అడుగంటిపోయినందున పంట పొలాలకు ఎంపీడీసీఎల్ వారు విద్యుత్ సరపరాను 20 గంటలకు పెంచాలని భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర ప్రతినిధి ధ్యాప దేవయ్య డిమాండ్ చేశారు. ఎంపీడీసీఎల్ వారు 18 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని 17 గంటలకు కుదించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయినం దున బోరు బావుల కింద సాగు చేసిన పంట పొలాలు ఎండిపోతున్నందున 20 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ఆయన ఎంపీడీసీఎల్ వారని కోరారు,20 గంటల విద్యుత్ సరఫరా చేస్తే బోరుబావుల కింద పంటలు పండి ఇంకా రెండు నెలలు అయితే రైతుల చేతికందుతుందని ధ్యాప దేవయ్య తెలిపారు,అదేవిధంగా మల్కపేట రిజర్వాయర్ ద్వారా సింగసముద్రంకు వెళ్లే నైన్త్ ప్యాకేజీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని దీనివలన వ్యవసాయ బావుల్లో బోరులల్లో చెరువు కుంటల్లో నీరు చేరి ఈ ప్రాంత భూగర్భ జలాలు పెరిగి పంటపోలాలు చేతికస్తాయన్నారు.తాను బోరు బావి కింద సాగు చేసిన పొలానికి నీరు లేక ఎకరంన్నర పొలం ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల తనకు సుమారు 60 వేల నష్టం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# మా భూమి మాకు ఇప్పించండి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 12 :** వృద్ధాప్యంలో ఆసరా ఆవుతారనుకున్న బిడ్డ ఆస్తి రాయించు కొని ఆసరావడం లేదు తన పోషణ నిమిత్తం తాను పట్టా చేయించిన భూమిని తిరిగే నాకే ఇప్పించాలని కోరుతూ వృద్ధ దంపతులు కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. ధర్మపురి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సురకంటి లింగారెడ్డి వారి పేరిట ఉన్న భూమి ,ఇల్లు, వృధాప్యం లో అసరా అవుతారని తన పెద్ద కుమార్తె పేరిట పట్టా చేయగా వారు పట్టించుకోవడంలేదని, తన పోషణకు తగిన న్యాయం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వృద్ధ దంపతులు సురకంటి లింగారెడ్డి, బుధమ్మ లు ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు.తన భార్య బుధమ్మకు ఇటీవల పక్షవాతం వచ్చి అనారోగ్యం బారిన పడి నడవలేని పరిస్థితిలో ఉన్న తాను వృధాప్యం తో ఇంటికి పరిమితం అయిన భూమి పట్టా చేయించుకునే సందర్భంలో పోషణ చూసుకుంటూ ఆసరాగా ఉంటానని భూమి పట్టా చేయించుకొని నేడు మా బాధ్యత పోషణ పట్టించుకోవడం లేదని తమ భూమి తమకు తిరిగి ఇప్పించాలని కోరుతూ ప్రజావాణి లో కలెక్టర్ ను కలసి దరఖాస్తు చేసుకోగా నెలకు ఐదువేల రూపాయలు ఇవ్వాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేసారు. అవి తన భార్య మందులకు సైతం సరిపోవని తన స్థలం తనకు ఇప్పించాలని సురకంటి లింగారెడ్డి వేడుకున్నారు.


# కాంగ్రెస్‌లో చేరిన మాజీ డిస్పీ గంగాధర్



**-ఇండిపెండెంట్‌గా పోటీ నుంచి విరమణ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 12 :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకున్నట్టు ప్రకటించారు. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సెక్రటేరియట్ కు వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ అధికార అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాల్సిందిగా మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 12 :** వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా ఉదయం ఆటో నెంబర్ ఏ పి15 వై 1335 ఆటోలో ప్రభుత్వం ప్రజలకు పంపిణి చేస్తున్న 5 కింటాల 5 వేల రూపాయల విలువ గల పిడిఎస్ రైస్ను ఎటువంటి అనుమతి లేకుండా వీణవంక గ్రామానికి చెందిన గంట గణేష్ తరలిస్తుండగా పట్టుకొని దాని ఓనర్, డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.